జయప్రద మూవీస్



నాకూ స్వతంత్రం వచ్చింది

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత:

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం

నటీ నటులు :

నర్సిమ్మ	:	కృష్ణంరాజు
శరభయ్య	:	గుమ్మడి
కనకయ్య	:	నాగభూషణం
గంగులు	:	ప్రభాకరరెడ్డి
ఫకీరు	:	రాజబాబు
రంగడు	:	పద్మనాభం
సిమ్మాద్రి	:	రావుగోపాలరావు
జగపతి	:	త్యాగరాజు
రామలింగం	:	అల్లు రామలింగయ్య
శాంతమ్మ	:	షావుకారు జానకి
కొర్లమ్మ	:	ప్రభ
దేవుడమ్మ	:	శుభ
సీతాలు	:	కె. విజయ
కాముడమ్మ	:	అనిత

కొత్తజంట : రవికాంత్ ... జయప్రద

మరియు

సాక్షిరంగారావు, మాడా, జగ్గారావు, రామకృష్ణ, నర్సింహా రావు, శ్యాంకుమార్ వర్మ, అప్పారావు, చంద్రరాజు, సూర్యచందరరావు, చంద్రం, సాంబశివరావు.

స్టూడియో: శ్రీ సారథి స్టూడియోస్ (ప్రై) లిమిటెడ్, హైదాబాద్.
అవుట్ డోర్స్: కాకినాడ, చిత్తూరు హైదాబాద్ పరిసరాలు.
లాబ్ ప్రాసెసింగ్: జెమినీ

పాటల పుస్తకం వెల : 25 పైసలు

కథాసంగ్రహం

స్వతంత్ర భానూదయ కిరణాలు దశదిశలా వ్యాపించాయి. మారుమూల ప్రాంతాలలో ప్రజలపై అనధికార దురధికారం సాగుతూనే వుంది. అలాంటి ఒక ప్రాంతంలో తమ బ్రతుకులకు స్వతంత్రం సాధించాలనీ, అప్పుల బాధనుండి బయట పడాలనే ప్రజా పోరాట ఉదంతమే యీ నాకూ స్వతంత్రం వచ్చింది.

గంగాపురం నిరుపేదల బెస్తలపాలెం. శరభయ్య, కనకయ్య, గంగులు పాలెం పెద్దలు. తమ ఖర్మకొద్దీ తమ జీవితాలిలా వున్నాయని ముసలితరం భావన. తెగింపే ఏ నాటికైన తమ కష్టాలకు ముగింపు అని యువతరం భావన. యువతరానికి నాయకుడు నర్సిమ్మ. శరభయ్యకు 13 గురు చనిపోయిన తర్వాత మిగిలిన ఒకే ఒక కొడుకు. ఇతనికి అండగా కనకయ్య పెద్ద కొడుకు రంగడు. కనకయ్య రెండో కొడుకు గోపి. జమిందారు జగపతివద్ద పాలేరు. గంగులుకున్న ఒక్క కొడుకు పకీరు....సీదు. నేల విడిచి గాలిలో బ్రతుకుతున్నాడు. తాగి తిరుగుతాడే గాని ఇంకేమీ పట్టదు, పట్టించుకోడు.

జగపతి భూస్వామి. బెస్తలకు అప్పులిచ్చి దోచుకుంటాడు. నేలపై నీటిపై కూడ గుత్తాధిపత్యం చెలాయిస్తున్న యీ ఉభయచరానికి విశాల భావాలుగల సుగుణశీల కాంతమ్మ భార్య. ఆలోచనా సరళిలో ఉత్తర దక్షిణ ధృవాలు. దుర్మార్గాన్ని ద్వేషించింది. మాంగల్యాన్ని గౌరవించింది. దాంపత్యం నామమాత్రం. నౌకరు గోపిని కొడుకులా ఆదరిస్తుంది. ఎంకితో పెళ్ళికి ప్రోత్సహించి దీవిస్తుంది.

జగపతి గుత్తాధికారాన్ని తిరస్కరించి తిరగబడతాడు నర్సిమ్మ. బ్రతుకులకు తెగించి పట్టుకొన్న చేపలను బరితెగించి పట్టుకుపోయే జగపతికివ్వకుండా పట్నంలో అమ్ముకొన్నారు. స్వతంత్రం వచ్చిందని సంబరాలు చేసుకొన్నారు. దీనిని సహించలేని జగపతి తన మనుషులతో వడవలు తగల బెట్టించాడు. బెస్తల బ్రతుకులు పస్తుల బ్రతుకులయ్యాయి.

పేదరికం చిత్రమైన సమస్యలు సృష్టిస్తుంది. చెప్పుకొంటే నవ్వొస్తుంది. ఆలోచిస్తే బాధ వేస్తుంది.

ఒక్క రూపాయికోసం కనకయ్య యింట్లో తండ్రీ కొడుకులు, కోడలు కొట్లాడుకుంటారు. ఎవరి అవసరం వారిది. తీరా అదీ చెల్లని రూపాయే. జగపతి దివాణంలో యిచ్చిందే.

కొడుకు పుట్టిందే ఆపరేషన్ చేయించుకో వద్దన్న తండ్రి (గంగులు) కోర్కెను కాదని, జబ్బునపడ్డ తండ్రిని ఆదుకోవాలనే తాపత్రయంలో కూతురు కొల్లమ్మ చేసిన త్యాగాన్ని అర్థం చేసుకోలేక పోయారు. శీలాన్నే శంకించారు. చివరకు అసలు విషయం తెలిసి ఊరంతా ఆశ్చర్యపడ్డారు. తండ్రి ఆనందించాడు. భర్త సిగ్గుపడిపోయాడు. తాగుబోతు పకీరు తన తప్పును గుర్తించాడు.

ఇలా అనేక సమస్యలతో సతమతమయ్యే బెస్తలు నర్సిమ్మ నాయకత్వాన ఎదురు తిరిగారు. ప్రజా పోరాటానికి అండగా నిలిచిన శాంతమ్మ జగపతి దౌర్జన్యానికి ఆహుతయింది. పీడితులంతా ఏకంగా వుండాలని చెప్పి కన్ను మూసింది. ప్రజలు కళ్ళు తెరిచారు.

సాధించిన కలపతో కొత్త పడవలు కట్టుకొని కొత్త బ్రతుకుల కోసం ఆరాటపడే బెస్తలను వారి నాయకుణ్ణి అంతం చేయాలని బరి తెగించాడు జగపతి, తనకు లొంగకపోతే పురుగుల్లా కాల్చిపారేస్తానన్న జగపతికి తమ వుసురు తగిలి పురుగులుపడి చస్తావని శపిస్తాడు నర్సిమ్మ.

ఈ ప్రజాపోరాటంలో గెలుపెవరిది ?

జగపతి అత్యాచారాలకు అంతులేదా ?

బెస్తపాలెం స్వాతంత్ర్యం ఎలా సాధించింది ?

చూడండి ! మీరే నిర్ణయించండి ! !

ఉత్తేజం, ఉద్రేకం, వినోదం, సొంపైన సంగీతం, కొత్తరీతిలో మేళవించి రూపొందించిన రంగుల చిత్రం. ఒక ధ్యేయం, ఆశయంగల చిత్రాలను నిర్మించడంలో పేరొందిన డా॥ ప్రభాకరరెడ్డి మరో ఉన్నతాశయంగల రంగు రంగుల చిత్రం. నాకూ స్వతంత్రం వచ్చింది.

★

పాటలు

పాట నెం. 1

రచన : దాశరథి　　　　　　　　పాడినది : రామకృష్ణ, రమణ, కోరస్

పల్లవి : ఓహో ....
ఓ గంగమ్మ తల్లీ
మా బంగారు తల్లీ
కెరటాల కెదురీదరా
సుడిగాలి నెదిరించరా
ఈ సంద్రాన్ని యేలాలిరా ....
మన జాలర్ల కెదురేదిరా —

చరణం 1 ఆటా పోటూ ఆటపాటలై పోవాలి
యెండా వానా పండు యెన్నొలే కావాలి
వంజరమైనా సొరసేపైనా
వల యిసిరేస్తే సిక్కాలి — ॥కెరటాల॥

చరణం 2 వానమబ్బులా వాలే పోటికి పోదాము
కండబలంతో గుండెబలంతో సాగేము
పడవే యిల్లై —నల గుడు మొకలై
పగలు రేయి గడిపేము— ॥కెరటాల॥

చరణం 3 యెల్లకాలము సల్లగ సూడు గంగమ్మా
మా పసుపు కుంకుమ కాపాడమ్మా — ఓయమ్మా
కడుపున దాచిన సంపదనంతా
కరువుతీరగ యివ్వమ్మా ॥కెరటాల॥

పాట నెం 2

రచన : సి. నారాయణరెడ్డి పాడినవారు :
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం. పి. సుశీల

పల్లవి : ఏమాయె...ఏమాయె ఓ పిల్లా - నీ
పలుకూ పదునూ ఏమాయె ఈయేళ

ఆమె : అప్పుడు చూపిన పలుకూ పదునూ
చరణం 1 ఇప్పుడు లేదుర మామా -
ఏమాయె - ఏమాయె ఈయేళ - నే
నేమని సెప్పను నీ మాయె ఓ మామా -

అతడు : అల్లరి చేసే ఆ సూపులేవీ - మరి
అలజడి రేపే ఆ పొంగులేవీ

ఆమె : సూపులు సేవల పాలాయె - నా
చరణం 2 పొంగులు నీ పాలాయె -

ఆమె : చల్లగ పారే యీ యేటిలోన
చంద్రుడ నిప్పులే చూశానోయ్ మామా

అతడు : నిప్పులు కావవి గుప్పున రేగే
నీ వయసు వేడి పిల్లా - ॥ఏమాయె॥

పాట నెం. 3

రచన : గోపి పాడినది :
పల్లవి : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల.

ఆమె : ఏయ్ నాయుళ్ళ సిన్నోడు
వడి మింటి సెంద్రుడాడు
నా వొంక సూ తేనే సాలు
నా వయసు కేదో పురటాలి గుబులు

అతడు : ఆ....ఇంతి ముద్దుల బంతి
సొగసైన శామంతి
మతిపోయె నీ సోకు సూసీ
నువ్వు నవ్వొద్దు పిచ్చోణ్ణి సేసీ- ॥నాయుళ్ల॥

చరణం 1 :

అతడు : సిరుగాలి నాకన్న గడుసైన దాయె
నిలువెల్ల నీ ఒళ్ళు ముద్దాడి పోయె
ఎన్నాల నా కన్న ఏ నోము నోసె
నిలువెల్ల నీ ఒళ్లు పెనవేసి కాసె- ॥నాయుళ్ల॥

చరణం : 2

ఆమె : నీ కంట పడగానే నా గుండెలో
మోగేను ఎన్నెన్ని సిరుగంటలో
కనికట్టు సేత్తావు- నీ సూపులో
కదలిక కనరాదు- నా కాళ్ళలో- ॥నాయుళ్ళ॥

పాట నెం 4

రచన : గోపి పాడినది : రామకృష్ణ, జానకి, కోరస్

పల్లవి :

మగ : సొతంత్రం వొచ్చింది
మన పంతం నెగ్గిందీ
హెయ్....చెయ్యెత్తి జే కొట్టరా

ఆడ : మన కష్టం తీరిందీ
మన ఇష్టం సాగిందీ
సొతంత్రం వొచ్చిందిరా—

చరణం : 1 వున్నోళ్ళు ఉన్నోళ్ళు కట్టారు మా నోళ్ళు
ఈరోజే తెరిచాము మా కళ్ళు
నల్లోడే తెల్లోడై - నడి నెత్తిన కూకుంటే
ఎందాక చేతులు కట్టుకు మొక్కేమూ
పెత్తందారుకు బత్తెందారును
దోచే హక్కు లేదన్నామూ —॥సొతంత్రం॥

చరణం : 2 ఈరోజే తెలిసింది - ఎన్నెల్లో కమ్మదనం
పడుచుపిల్ల ఓరచూపులో సక్కదనం—
ఈయాళే దొరికింది సిరుగాలి సల్లదనం
నచ్చినోడి కౌగిలిలోని ఎచ్చదనం
సీకటి తొలగే ఎలుగొచ్చిందీ
బతుకుఏమిటో తెలిసొచ్చింది ॥సొతంత్రం॥

పాట నెం 6

రచన : సి. నారాయణరెడ్డి

పాడినది : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ, నవకాంత్

పల్లవి : బతుకు బతక నివ్వరురా వున్నోళ్ళు
పడవ సాగ నివ్వరురా పెద్దోళ్ళు
పెద్ద పెద్దోలు—పెద్ద పెద్దోళ్ళ పెద్ద పెద్దోళ్ళ....

చరణం 1 ఎముకలే కొయ్యలుగా
నరాలే తాళ్ళుగా
కట్టుకున్న పడవలనే
తగల బెట్టినారురా —
పేదోళ్ళ నోళ్ళలో మట్టి గొట్టినారురా —
॥బతకనివ్వరురా॥

చరణం 2 ఎలుతురెవడి సొమ్మురా
నీరెవడి సొత్తురా —
ఎలుతురులో కరిగెనోళ్ళే
మెలగాలంట
నీటిపైన అళ్ళమాదే సెళ్ళాలంట—సెల్లాలంట....
॥బతకనివ్వరురా॥

చరణం 3 కట్టలేసి నిలిపారా
పాలుపోసి పెంచారా
ఉప్పునీట గాలికి పెరిగే సేపలపైన
ఒళ్ళు పంచని సోమరిపోతుల పెత్తనాలా
బోడి పెత్తనాలా.... ॥బతకనివ్వరురా॥

చరణం 4 నిలపలేరు పొద్దుపొడుపును
ఆపలేరు బతుకు పడవను
చీకటెంత ముసిరినగానీ
పొద్దుపొడుపు తప్పదురా
నిలువునా కాల్చినగానీ
బతుకు పడవ ఆగదురా —
బతుకు పడవ ఆగదురా —

పాట నెం. 6

రచన : గోపీ పాడినది : సుశీల, బాలసుబ్రహ్మణ్యం

కోరస్ : హైలో హైలో హైలో హైలో
హైలో హైలో హైలో హైలో

అతడు : ఎంకీ నే సూడలేనే— ఎలుతురులో నీ రూపు
ఎలిగి పోతుంటేనూ—అహా అహా ఓహో—ఓహో

ఆమె : ఈ వెలుగు నీదేనురా

ఊపిరి ఉండేదాకా–

ఈ జనమ కడదాకా–ఆహా ఆహా ఓహో–ఓహో

హైలో హైలో హైలో హైలో

హైలో హైలో హైలో హైలో

అతడు : ఏ వేళా సిగపూలై

ఎన్నంటి నేనుండనా

ఆమె : పొదలోని పూవల్లే

నీ వొడిలో దాగనా

ఎదపైన రవ్వంత చోటిస్తే

ఈ వెలుగు నీదేనురా

వూపిరి వుండేదాకా

ఈ జనమ కడదాకా – అహా...ఓహో –

అతడు : ఎన్నెల్లో సంద్రంలా – నా మనసూ పొంగితే

సంద్రంలో కెరటాలై కోరికలే తరిమితే

వూరిస్తూ వుడికిస్తూ నీ వుంటే

ఎంకి నే సూడలేవే –

ఎలుతురలో నీ రూపు

ఎలిగిపోతుంటేను –

సాంకేతిక నిపుణులు

కథ: మాటలు	:	గణేష్ పాత్రో
సినేరియో	:	మద్దిపట్ల సూరి
పాటలు	:	దాశరథి, డా॥ సి. నారాయణరెడ్డి, గోపి
నేపథ్యం	:	సుశీల, జానకి, బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ, నవకాంత్
నృత్యం	:	పసుమర్తి - శీను
స్టంటు	:	సాంబశివరావు
దుస్తులు	:	చక్రధరరావు
మేకప్	:	జయకృష్ణ, పీర్రాజు, మాధవరావు, రామకృష్ణ, కృష్ణ, రాము
స్టిల్స్	:	శేషారావు
కళ	:	అనంతరాం
పబ్లిసిటీ	:	రామారావ్ ఆర్ట్స్ - కె. వి. ఆర్. మూర్తి
సహకార దర్శకులు	:	జి. కేశవరావు - ఎ. డిమిత్రావ్, B.Sc.
ప్రొడక్షన్ కంట్రోలర్	:	రఘురాంరెడ్డి
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	:	యం. సత్యన్నారాయణరెడ్డి, B. Com.
ట్రాన్స్‌పోర్టు	:	అప్పారావు - విజయశేన్
జూనియర్ ఆర్టిస్టు సప్లయిర్	:	గోపాల్
నిర్మాణ నిర్వహణ	:	అట్లూరి పూర్ణచంద్రరావు
కూర్పు	:	మార్తాండ్
ఫొటోగ్రఫీ	:	పి. దేవరాజ్, W.I.C.A.
సంగీతం	:	సత్యం
స్క్రీన్‌ప్లే దర్శకత్వం	:	లక్ష్మీదీపక్
నిర్మాత	:	డా॥ ఎం. ప్రభాకరరెడ్డి, M.B.B.S.

జయప్రద మూవీస్

" నాకూ స్వతంత్రం వచ్చింది "

(ఈస్ట్‌మన్ కలర్)

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-520004   ఫోన్ నెం : 75302

జయప్రద మూవీస్

నాకూ స్వతంత్రం వచ్చింది

ఈస్ట్మన్ కలర్

నిర్మాత: ఎం. ప్రభాకరరెడ్డి

లక్ష్మీదీపక్

